# కిక్కు తగ్గింది..!

(మొదటిపేజీ తరువాయి)
102 మాత్రమే. దీనిని బట్టి చూస్తే మద్యం వ్యాపారం చేసేందుకు జనాలు ఆసక్తి చూపడం లేదని వాదనేది తేటతెల్లం అవుతోంది. కగా టెండర్లు వేసేందుకు మరో ఏడు రోజుల మాత్రమే గడవు ఉండటం గమనార్హం. ఒడేళ్ల క్రితం జిల్లాలో మద్యం షాపుల కోసం ఏకంగా 5057 టెంటర్లు పడ్డాయి.దీంతో ప్రభుతా గత ర్వెనికి రెండేళ్లకు గానూ లైసెన్సు ఫీజు ద్వారా రూ.202 కోట్ల 28 లక్షల ఆదాయం సమకూరింది. కానీ ఆ సారి 2వేల టెండర్లు కూడా పడే అవకాశం లేదని పలువురు లిక్కర్ వ్యాపారుల మధ్య చర్చ సాగుతోంది. దీంతో గత సీజన్‌తో పోలీస్తే సగానికి సగం ఆదాయం తగ్గే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు.



### రూ.3 లక్షలే కారణమా...
మధ్యంషాపుల టెండర్ వేసేందుకు ఈ సారి ఏడాదికి రూ. 3 లక్షలు లైసెన్సు ఫీజు కట్టాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. లైసెన్సు ఫీజు పెరగడంతో వ్యాపారులు వెనుకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది. గత ఏడాది ఇదే లైసెన్సు ఫీజు రూ.2 లక్షలు మాత్రమే. ఏకంగా ఒకే సారి రూ.1లక్ష పెంచడంతో వ్యాపారులు ముందుకొచ్చే పరిస్థితి కనిపించడం లేదు.

### జిల్లాలో వింత పరిస్థితి...
మధ్యం షాపుల టెండర్ల విషయంలో ఈ సారి వింత పరిస్థితి ఎదురవుతోంది. గత సీజన్‌లో చాలా మంది జతకట్టి మనిషికి రూ.20 వేల నుండి రూ.30 వేల వరకు కలుపుకుని రూ.2 లక్షలు పోగు చేసి టెండర్లు వేశారు. ఈ తరహా వేసిన టెండర్లు 30 నుండి 40 శాతం వరకు ఉన్నట్లు తెలుస్తోంది. కానీ ఈ సారి ఆ పరిస్థితి లేదు. కొద్ది మొత్తాల్లో డబ్బులు వేసుకుని టెండర్లు వేసేందుకు ఎవ్వరూ ఆసక్తి చూపడం లేదు. జిల్లా వ్యాప్తంగా దశాబ్దాల కాలం మద్యం వ్యాపారంల ఆరితేరిన వారు ఒక్కటై పోయి కొద్ది మొత్తాల్లో జిల్లా అంతా కలిసికట్టుగా టెండర్లు వేయడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. కొత్త వారు టెండర్లు వేద్దామని ఆలోచన చేస్తున్నప్పటికీ డబ్బులు పోతాయని, గత ఏడాది ప్రజలు 80 కోట్లకు పైగా డబ్బులు పోగొట్టుకుని అప్పుల పాలయ్యారు. ఈ వ్యాపారం మీకు అవసరమా అని భయపెట్టిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక ప్రక్క ప్రభుత్వం లైసెన్సు ఫీజు పెంచడం, గత ఏడాది పెద్ద మొత్తాల్లో టెండర్లు వేసి డబ్బులు చేజార్చుకోవడంతో మధ్యం షాపులకు టెండర్లు వేసేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు.

# ఫలించిన కూనంనేని కృషి

(మొదటిపేజీ తరువాయి)
మున్సిపల్, విద్యుత్, భగీరథ శాఖల అధికారులతో కలిసి ఎంఎల్‌ఏ కూనంనేని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టాఫీస్ సెంటర్ నుండి హేమచంద్రాపురం వరకు, సింగరేణి ప్రధాన కార్యాలయం నుండి సింగరేణి ప్రధాన ఆస్పత్రి, అదే విధంగా సింగరేణి మెయిన్ స్టోర్స్ వరకు మూడు రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పునఃనిర్మాణ పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ మూడు రోడ్ల నిర్మాణం కోసం సంస్థ ద్వారా రూ.2.80 కోట్లు మంజూరు చేసింది. పనులువ కొద్దిరోజుల్లోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోనికి తెస్తామని కూనంనేని తెలిపారు. రెండో దఫాగా బస్టాండ్ సెంటర్ నుండి త్రిమాత టెంపుల్ వరకు రోడ్డు పునఃనిర్మాణం, వెడల్పు, బస్టాండ్ గేట్ సెంటర్లో హైమాస్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. సంస్థ ద్వారా నిధులు రాబట్టేందుకు నాలుగు నెలలుగా కృషి జరుగుతోందని, యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చిన ఫలితంగా నిధులు మంజూరైనట్లు చెప్పారు. రోడ్ల పరిశీలనలో కూనంనేని వెంట జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, కమీనర్ సుజాత, సంగరేణి, ట్రాక్సో, మిషన్ భగీరథ అధికారులు సూర్యనారాయణ, రాజేంద్రప్రసాద్, సాంబశివరావు, రంగస్వామి, సాయి, ఏఐటియూసి సిపిఐ, నాయకులు వంగ వెంకట్, రత్నకుమారి, ధర్మరాజు, ముడెత్తుల శ్రీనివాస్, నిర్మల, భాగ్యలక్ష్మీ , అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కుట్రలను ప్రజలకు వివరించాలి




(మొదటిపేజీ తరువాయి)
ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఎన్నికల్లో మోడీ, అమిత్‌షా బిజెపి ప్రభుత్వం దొంగ ఓట్లతోనే అధికారంలోకి వచ్చిందన్నారు. బిహార్‌లో జరిగిన ఓట్ల చోరీ రాహుల్ గాంధీ పూర్తి ఆధారాలతో బయటపెట్టారన్నారు. రాజ్యాంగం మనకు కల్పించిన ప్రాథమిక హక్కు అయిన ఓటు హక్కును కూడా సరిగ్గా వినియోగించుకునే పరిస్థితి లేకుండా బిజెపి ప్రభుత్వం చేస్తుందన్నారు. స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం, సిబిఐ, ఈడి వంటి సంస్థలను మోడీ ప్రభుత్వం తమ చెప్పుచేతల్లోకి తీసుకుని ఎదుటి వారిపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. తమకు అనుకూలమైన ఓటర్లను నమోదు చేయడమో లేక అనుకూలం కానీ వారి ఓట్లు తీసివేయడమో జరుగుతుందన్నారు. మనకు నచ్చిన వారిని ఎన్నికల్లో ఎన్నుకోవాలంటే ఖచ్చితంగా మనకు ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. అందు కోసమే రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశ వ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం చేస్తున్న వికృత చేష్టలకు నిరసనగా సంతకాల సేకరణ చేపట్టిందన్నారు. సంతకాల సేకరణ ఉద్యమ రూపంలో సాగాలన్నారు. ఖమ్మం నియోజక వర్గంలో 346 బూత్‌ల్లో సంతకాల సేకరణ పూర్తి చేయాలన్నారు. కార్పొరేటర్లు, డివిజన్, గ్రామ అధ్యక్షులు ఇంటింటికి వెళ్లి బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను వివరించి సంతకాలు సేకరించాలని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ ప్రగతిబాటలో ఉందని తెలిపారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు రాహుల్ గాంధీ ఉక్కు సంకల్పంతో ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బిసి రిజర్వేషన్ పై పట్టుదలతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎంఎల్‌ఏ రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు మహ్మద్ జావిద్, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమాజోహరా, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మినారాయణ, ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, ఆత్మ కమిటీ ఛైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్, రఘునాథపాలెం మండల అధ్యక్షులు వాంకుడోత్ దీప్లానాయక్, చోటాబాబా, సొసైటీ ఛైర్మెన్లు రావూరి సైదుబాబు, తాతా రఘురాం, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకపోయినా..
# అభివృద్ధిపై తగ్గేది లేదు

(మొదటిపేజీ తరువాయి)
అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రజా ప్రభుత్వం ఏర్పడి నాటికి ఆర్థిక పరిస్థితి బాగలేదని అన్నారు. అభివృద్ధి సంక్షేమం పట్ల వెనక్కి తగ్గటం లేదని అన్నారు. ఆర్థిక పరిస్థితి ని బాగు చేస్తూ..అనేక సంఏమ పదకాలు అమలు చేసున్నట్టు తెలిపారు. ఉచిత విద్యుత్, రూ.500 లకు సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. 25 లక్షల మంది రైతులకు, రూ.2 లక్షల వరకు రుణమాఫీ కింద రూ.21 వేల కోట్లు ప్రభుత్వం ఏర్పడ్డ 9 నెలలోనే అందించామన్నారు.రైతు భరోసా సహాయం 12 వేల కు పెంచినట్లు తెలిపారు. ఒకేసారి 9 రోజులలో 9 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. 11 లక్షల నూతన రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. పాత రేషన్ కార్డులలో 17 లక్షల కొత్త పేర్లు నమోదు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. సన్న ధాన్యం మద్దతు ధరతో పాటు బోనస్ కూడ మొదటివిడత అందిచినట్లు తెలిపారు. రూ.22.500 వేల కోట్ల తో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేసినట్లు తెలిపారు. రాబోయే మూడేళ్లలో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల ను అందిస్తామని అన్నారు. ప్రతీ సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు. పేదల పక్షపాతి ఇందిరమ్మ ప్రభుత్వం ను, ప్రజలు ఆదరించి ప్రభుత్వం కు వెన్నంటి ఉండాలని మంత్రి అన్నారు. నేలకొండపల్లి కి చెందిన నాగామృత గ్రూప్2 ద్వారా ఎక్సైజ్ ఎస్సై గా ఉద్యోగం సాధించటం పట్ల అమెను అభినందించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రమేష్, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, భద్రయ్య, గూడవల్లి రాంబ్రహ్మం, జెర్రిపోతుల అంజినీ, బచ్చలకూరి నాగరాజు, వేగినాటి లక్ష్మినర్సయ్య, కడియాల నరేష్, "గుండా బ్రహ్మం. జెర్రిపోతులు సత్యనారాయణ, నల్లాని మల్లిఖార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఏఐటియుసిలో చేరిన పూల వ్యాపారులు



ప్రజాపక్షం/ఇల్లందు: పట్టణంలోని పూల వ్యాపారస్తులు సిపిఐ అనుబంధ సంఘం ఏఐటియుసిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య సమక్షంలో శనివారం ఏఐటియుసి సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. పూల సంఘానికి గౌరవ అధ్యక్షులుగా కే సారయ్య, అధ్యక్షుడిగా ఖాజా పాషా, కార్యదర్శిగా నాగుల్ మీరా, 25 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఖాజా పాషా, నాగుల్ మీరా మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐలో తామంతా చేరుతున్నట్లు ప్రకటించారు. సిపిఐ పార్టీ అనుబంధ సంఘమైన ఏఐటియుసితో కలిసి పని చేస్తామని ప్రకటించారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సబ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, గడదాసు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# బాలికలు ఆత్మ విశ్వాసంతో ఎదగాలి




ప్రజాపక్షం/పాల్వంచ : బాలికలు ఆత్మ విశ్వాసంతో ఎదగాలని స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్‌మెండు రాజమల్లు అన్నారు. పాల్వంచలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ డిగ్రీ కళాశాలలో ప్రపంచ బాలికా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా మెజిస్ట్రేట్ మాట్లాడుతూ బాలికల పట్ల సమాజంలో ఇంకా కొనసాగుతున్న అసమానతలు, వివక్ష, భద్రతా లోపాల పట్ల అవగాహన కల్పించటం అవసరమన్నారు. బాలికల, విద్య, వైద్యం, రక్షణ వంటి హక్కులను కాపాడటం ప్రతీ ఒక్కరి బాద్యత అన్నారు. బాలికల హక్కులను పరి రక్షించేందుకు, సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పటానికి ప్రతీ సంవత్సరం అక్టోబర్ 11వ, తేదీన బాలికల దినోత్సవం నిర్వహించడం జరుగుతున్నదని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు పట్టుదలతో, సమయ స్పూర్తితో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. బాలలు, బాలికలు ఏదేని ప్రమాదంలో ఉన్న సమయంలో వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా అత్యవసర నంబర్లు అయిన 100, 112 ద్వారా సమాచారం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ గోపిక్రిష్ణ, జనరల్ సెక్రటరీ భాగం మాధవరావు, సిడబ్ల్యూసి మెంబర్ సాధిక్ పాషా, కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. సంగీత, అద్యాపకులు పుష్ప, రమ్య, సునీత పాల్గొన్నారు.

